క్లుప్తంగా

అక్రమ అరెస్టును ఖండిస్తున్నాం



ఆర్మూర్: ఆర్మూర్‌లోని బీజేవైఎం నాయకుల ను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని బీజేవైఎం జిల్లా ప్రధానకార్యదర్శి మందుల బాలు తీవ్రంగా ఖండించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మేల్కొని హాస్టళ్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. నాయకులు కలిగోట ప్రశాంత్, పెద్దోళ్ల భరత్, నరేష్‌చారి తదితరులు ఉన్నారు.

మహేష్‌గౌడ్‌ను విమర్శించే హక్కు లేదు

నందిపేట్(ఆర్మూర్): పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్‌ను విమర్శించే నైతిక హక్కు ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డికి లేదని కాంగ్రెస్ నాయకులు విమర్శించారు. నందిపేటలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో జీవన్‌రెడ్డి వ్యాఖ్యలకు నిరసనగా ధర్నా నిర్వహించారు. అనంతరం జీవన్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. మహేష్‌కుమార్‌గౌడ్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకొని జీవన్‌రెడ్డి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. నాయకులు మంద మహిపాల్, లక్ష్మన్‌గౌడ్, అశోక్‌గౌడ్, దశగౌడ్, జాకీర్, కిష్టగౌడ్, బైండ్ల ప్రశాంత్, తిమ్ముల పోశెట్టి, యూసుఫ్, నాగరాజ్, హరీష్, దశరథ్ శ్రీనివాస్‌గౌడ్, ఐలాపూర్ రాజు, గంగయ్య, మేకల గంగాధర్, మన్నె సాగర్, కంఠం చిన్నయ్య పాల్గొన్నారు.

బాల్కొండ: పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్‌గౌడ్‌పై ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటేష్‌గౌడ్ తెలిపారు. మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. భవిష్యత్‌లో ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదన్నారు. ఏఎంసీ డైరెక్టర్ జైడి రవి, నాయకులు గంగాధర్, ఇమ్రాన్, సంజీవ్‌గౌడ్, రాజుకుమార్, అరవింద్, రియాజ్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ బడులను విస్మరించిన ప్రభుత్వం


ఆర్మూర్‌టౌన్: ప్రభుత్వ పాఠశాల, సంక్షేమ వసతి గృహలు, గురుకులాలో నెలకొన్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని పీడీఎస్‌యూ ఆర్మూర్ ఏరియా ప్రధాన కార్యాదర్శి నిఖిల్ అన్నారు. పట్టణంలో పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రిని కేటాయించాలన్నారు. విద్యారంగ సమస్యలను పరిష్కరించాలన్నారు. శనివారం నిర్వహించే ప్రభుత్వ పాఠశాలల బంద్‌ను విజయవంతం చేయాలన్నారు. నాయకులు చందు, సాయి, అరవింద్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

సర్కార్ దవాఖానాలను బలోపేతం చేయాలి



ఆర్మూర్‌టౌన్: రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సర్కార్ దవాఖానాలను బలోపేతం చేయాలని పీవోడబ్ల్యూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గోదావరి, పీవైఎల్ జిల్లా అధ్యక్షురాలు అనీస్ అన్నారు. పట్టణంలోని ఏరియా ఆస్పత్రిని, ప్రైవేట్ ఆస్పత్రులను శుక్రవారం వారు సందర్శించారు. కార్పొరేట్ ప్రయివేట్ ఆస్పత్రులలో ఫీజుల దోపిడీని అరికట్టాలన్నారు. ఆర్ఎంపీ, పీఎంపీలు కమీషన్ల వ్యవహారంతో రోగులపై అధిక భారం పడుతుందన్నారు. నాయకులు మనోజ్, మోహన్, సత్తెమ్మ, నర్సమ్మ, పద్మ, పుష్పలత, లక్ష్మీ పాల్గొన్నారు.

విద్యుత్ శాఖ పాలం బాట



రుద్రూర్: కోటగిరి శివారులోని వ్యవసాయ క్షేత్రాల్లో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం పాలంబాట కార్యక్రమం నిర్వహించారు. అధికారులు విద్యుత్ సరఫరా గురించి రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ పొదుపుపై అవగాహన కల్పించారు. ట్రాన్స్‌కో ఏఈ బుజ్జిబాబు, లైన్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు, లైన్‌మన్ రాజు పాల్గొన్నారు.

కఠిన చర్యలు తీసుకోవాలి



రుద్రూర్: కోటగిరి మండలం యాద్‌గార్ పూర్‌లో రోడ్డుకిరువైపులా ఉన్న చెట్లను నరికివేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఈమేరకు గ్రామంలో శుక్రవారం రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఎంపీవో చందర్‌కు వినతి పత్రం అందజేశారు.

శిథిలావస్థలో పాఠశాల భవనం

- నిలిచిన అదనపు గదుల నిర్మాణం
- లక్కోరలోని జెడ్పీహెచ్ఎస్ దుస్థితి



శిథిలావస్థకు చేరిన లక్కోర ఉన్నత పాఠశాల



ఆగిపోయిన అదనపు గదుల నిర్మాణం

వేల్పూర్ : మండలంలోని లక్కోరలో గల ఉన్నత పాఠశాల భవనం శిథిలావస్థకు చేరడంతో గోడలు, స్లాబు పెచ్చులు ఊడిపోతున్నాయి. దీంతో ఉపాధ్యాయులు భయంతో తరగతులు నిర్వహిస్తుండగా, విద్యార్థులు బిక్కు బిక్కుమంటూ పాఠాలు వినాల్సి వస్తోంది. దశాబ్దాల కిందట నిర్మించిన భవనం కావడంతో సమస్యను తీర్చడానికి బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి సుమారు ఎనిమిదేళ్ల కింద సర్వశిక్షా అభియాన్ నిధులు రూ. 18 లక్షలు మంజూరు చేయించారు. వీటితో 3అదనపు గదుల నిర్మాణం చేపట్టారు. గదులను స్లాబు వరకు నిర్మించారు. సుమారు రూ. 10 లక్షల వరకు పనులు జరుగగా, అధికారులు కేవలం రూ. 7లక్షలు మాత్రమే బిల్లు చేసినట్లు సమాచారం. దీంతో తనకు బిల్లులో రూ. 3లక్షలు కోత పెట్టారని, తాను పనులు చేయలేనని కాంట్రాక్టర్ చేతులెత్తేశారు. దీంతో అదనపు గదుల నిర్మాణం పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయి. సమస్యను అధికారులకు, నాయకులకు విన్నవిస్తున్నా తీర్చడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. ప్రస్తుతం స్కూలు పాత భవనంలో ఐదు తరగతి గదులు, ఒక ఆఫీస్‌రూం, మరొకటి స్టాఫ్‌రూం ఉన్నాయి. సైన్స్‌ల్యాబ్, లైబ్రరీకి గదులు లేవు. ప్రస్తుతం ఉన్న భవనం పాతబడి పోవడంతో పూర్తిగా నూతన భవనం నిర్మిస్తేనే సమస్య తీరుతుందని గ్రామస్తులు పేర్కొంటున్నారు. అసంపూర్తిగా మిగిలిన 3గదులతో పాటు మరో ఆరు గదులు అవసరమని చెబుతున్నారు. కానీ అసంపూర్తి పనుల కారణంగా నూతన పనులకు నిధులు రావడం లేదని పాఠశాల సిబ్బంది పేర్కొంటున్నారు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించి పాఠశాలకు నూతన భవనం నిర్మించాలని, అసంపూర్తి పనులను పూర్తిచేయించాలని విద్యార్థులు, గ్రామస్తులు కోరుతున్నారు.

ప్రతిపాదనలు పంపించాం..



లక్కోర హైస్కూలు భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరింది. స్కూలు ముందర ఉన్న 63 నంబరు జాతీయ రహదారిని విస్తరించే అవకాశం ఉన్నందున, స్కూలు కాంపౌండ్ వాల్ అందులో పోతుంది. దీంతో స్కూలుకు రక్షణ ఉండదు. ఆగిపోయిన అదనపు గదులు పూర్తి చేయించడంతోపాటు మరో ఆరు కొత్త గదులు మంజూరు చేయాలి. ఈమేరకు అధికారులకు ప్రతిపాదనలు పంపించాం.

–రేణుక, హెచ్ఎం, ఎంఈవో, వేల్పూర్

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి



మోకాన్‌పల్లిలో విద్యార్థుల భోజనాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ అంకిత్



పెర్కిట్ కేజీబీవీలో విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న మున్సిపల్ కమిషనర్ రాజు

పెర్కిట్(ఆర్మూర్)/వర్ని/కమ్మర్‌పల్లి/నవీపేట : విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని అదనపు కలెక్టర్ అంకిత్ సిబ్బందికి సూచించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలోని ప్రభుత్వ విద్యాసంస్థలను స్థానిక అధికారులు తనిఖీ చేస్తున్నారు. ఈమేరకు శుక్రవారం నవీపేట మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలలు, కళాశాలలను అడిషనల్ కలెక్టర్(స్థానిక సంస్థలు) అంకిత్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు వండిన ఆహారాన్ని పరిశీలించారు. విద్యార్థులకు అందించే భోజనంలో నాణ్యత పాటించాలని సిబ్బందికి సూచించారు. అలాగే పెర్కిట్ కేజీబీవీ పాఠశాలను ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్ రాజు పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. వర్ని మండలంలోని వడ్డేపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్లో మధ్యాహ్న భోజనాన్ని ఎంపీడీవో వెంకటేష్ తనిఖీ చేశారు. పాఠశాలలో స్టోర్ రూమ్, వంటగది, డైనింగ్ హాల్, పరిసరాలను పరిశీలించి శుభ్రత పాటించాలని సిబ్బందికి సూచించారు. కమ్మర్‌పల్లి మండల కేంద్రంలోని మండల విద్యావనరుల కేంద్రంలో మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులతో ఎంఈవో అంద్రయ్య ప్రత్యేక సమావేశం నిర్వహించారు. నాణ్యమైన ఆహార పదార్థాలు ఉపయోగించాలని, వంట పాత్రలు శుభ్రంగా ఉంచాలని నిర్వాహకులకు తెలియజేశారు. ఆయా మండలాల అధికారులు, పాఠశాలల సిబ్బంది ఉన్నారు.

వ్యవసాయ కార్మికులకు జీవన భృతి ఇవ్వాలి



రెంజల్‌లో ధర్నా నిర్వహిస్తున్న నాయకులు

రెంజల్(బోధన్): వ్యవసాయ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీమేరకు రూ. 12వేల జీవన భృతి అందించాలని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు శుక్రవారం రెంజల్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, ఇన్‌చార్జి తహసీల్దార్ శ్రావణ్‌కుమార్‌కు వినతిపత్రం అందించారు. ప్రభుత్వం వ్యవసాయ కార్మికులకు జీవనభృతిని అందించే వరకు ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తామని ప్రతినిధులు పేర్కొన్నారు. డిసెంబర్ 2న కలెక్టరేట్ల ముట్టడి చేస్తామని హెచ్చరించారు. నాయకులు గుమ్ముల గంగాధర్, పార్వతి రాజేశ్వర్, నసీర్, ఒడ్డెన్న, పుట్టి నాగన్న, పోశెట్టి, గోపాల్, లక్ష్మణ్, రవి, సాయిలు, మక్కన్న, గంగాధర్, జబ్బార్, హమీద్ తదితరులు పాల్గొన్నారు.

జీవన భృతి సాధనకు పోరాడుతాం

బోధన్ : వ్యవసాయ కార్మికులకు జీవన భృతి సాధన కోసం పోరాడుతామని అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రతినిధి సీతారం అన్నారు. శుక్రవారం పట్టణంలోని పలు వార్డుల్లో కరపత్రాలు పంపిణీ చేసి ప్రచారం నిర్వహించారు. నాయకులు పడాల శంకర్, సాయిలు, బీ. శంకర్, కబీర్‌ఖాన్, సలీం తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి



బోధన్‌లో నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

బోధన్‌రూరల్: రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని తెలంగాణ సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం (టీఎస్ఎస్‌యూఎస్) జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్ డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం ఆయన ఉద్యోగులతో కలిసి పట్టణంలోని ఎంఈవో కార్యాలయం ఎదుట నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. తమ సమస్యలపై వెంటనే ప్రభుత్వం స్పందించి హామీలను నెరవేర్చాలని కోరారు. లేనిపక్షంలో డిసెంబర్ మొదటి వారంలో ఉద్యోగులంతా సమ్మెకు వెళ్తారని అన్నారు. నాయకులు లక్ష్మణ్, బాబు, నగేష్, యూసుఫ్‌అలీ, శివానంద్, రేఖ, విజయ, స్వర్ణలత పాల్గొన్నారు.

నవీపేట: సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని మండలంలోని ఉద్యోగులు శుక్రవారం ఎంఈవో కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. జేఏసీ ప్రతినిధులు రాకేష్, లక్ష్మీనారాయణ, అరవింద్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత విద్యను అందించాలి

బాల్కొండ: రాష్ట్రంలో కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్యను అందించాలని ధర్మసమాజ్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు శుక్రవారం మండల కేంద్రంలో రాస్తారోకో నిర్వహించారు. ప్రజలందరికీ నాణ్యమైన విద్యా, వైద్యం అందించాలన్నారు. పేదలకు కనీస వసతులు కల్పించాలన్నారు. అనంతరం తహసీల్దార్ శ్రీధర్‌కు వినతిపత్రం అందజేశారు. నాయకులు మురళి, హరప్ప, ఆత్మగౌరవ్, రాజేందర్, శేఖర్, నితిష్ రంజీత్ ఉన్నారు.

బాల్యవివాహాలపై అవగాహన

రుద్రూర్: పోతంగల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మహిళ శిశు సంక్షేమ కేంద్రం ఆధ్వర్యంలో బాల వివాహ ముక్త భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా బోధన్ సీడీపీవో రాధిక మాట్లాడుతూ.. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాల గూర్చి వివరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ మల్లయ్య, ఐసీడీఎస్ సూపర్‌వైజర్‌లు సుమలత, మణి, హెచ్ఎం సాయిలు తదితరులు ఉన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



ఆర్మూర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు



నందిపేటలో ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

నందిపేట్(ఆర్మూర్): విద్యార్థులు, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలో శుక్రవారం మత్తు పదార్థాల నియంత్రణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులతో ఆయన డ్రగ్ ఫ్రీ ప్రతిజ్ఞ చేయించారు. మత్తు పదార్థాలు సేవించడం వల్లే కలిగే అనర్థాలను వివరించారు. అధికారి లక్ష్మన్‌శాస్త్రి, హెచ్‌ఓడీలు కిశోర్, లావణ్య, అధ్యాపక బృందం, సిబ్బంది పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి..

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు శుక్రవారం రోడ్డు సేఫ్టీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆర్మూర్ ఎస్‌హెచ్‌వో సత్యనారాయణగౌడ్ మాట్లాడుతూ.. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. అనంతరం విద్యార్థులు హెల్మెట్ లేని, సీట్ బెల్ట్ ధరించని ప్రయాణికులకు గులాబి పుష్పం ఇచ్చి హెల్మెట్ ఎందుకు ధరించాలో వివరించారు. ప్రిన్సిపల్ ముత్తు, డీన్ రాకేష్, రాజేశ్వర్, ఉపాధ్యయులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం..

విఠలేశ్వరాలయంలో జడ్జి పూజలు



రుద్రూర్: మండల కేంద్రంలోని పాండురంగ విఠలేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం నిజామాబాద్ సీనియర్ సివిల్ జడ్జి పద్మావతి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణలో కార్తీక మాసం సందర్భంగా ఏర్పాటు చేసి ఆకాశ దీపం వెలిగించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జడ్జిని సత్కరించారు. అర్చకులు రామశర్మ కులకర్ణి, నారాయణ రావ్ కులకర్ణి, ఆలయ కమిటి సభ్యులు కర్క అశోక్, కొలస్ గంగాధర్, మహిళ కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శివపార్వతుల కల్యాణం



బోధన్‌రూరల్: పట్టణంలోని చక్రేశ్వర శివాలయంలో శివపార్వతుల కల్యాణం ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకులు గణేష్ మహరాజ్ బృందం ఆధ్వర్యంలో వేద మంత్రోచ్చరణల మధ్య శివ పార్వతుల ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి కల్యాణం జరిపించారు. ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు హరికాంత్ చారి, లక్ష్మన్, లింగం, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

బోధన్‌లో నెక్సాన్ పేయింట్స్ షోరూం ప్రారంభం



బోధన్ : పట్టణంలోని ఆర్టీసీ కొత్త బస్టాండ్ ఎదురుగా నెక్సాన్ పెయింట్స్ కంపెనీ ఎక్స్‌క్లూజివ్ షోరూంను శుక్రవారం కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ కర్తరాం చౌదరి, షోరూం నిర్వాహకులతో కలసి ప్రారంభం చేశారు. ఈసందర్భంగా ఎండీ మాట్లాడుతూ.. తమ కంపెనీ పేయింట్స్ ఎంతో ప్రజాదరణ పొందాయని పేర్కొన్నారు. త్వరలోనే రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో కంపెనీ షోరూంలు ప్రారంభిస్తామని, ఈక్రమంలో దక్షిణ భారత దేశంలో మరింత విస్తరణ చేపడుతామని వెల్లడించారు. కార్యక్రమానికి విచ్చేసిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మేడపాటి ప్రకాష్‌రెడ్డికి పెయింట్స్ బాక్స్‌ను ఎండీ అందించారు. నెక్సాన్ పెయింట్స్ కంపెనీ అసిస్టెంట్ డైరెక్టర్ ప్రవీణ్ చౌదరి, మార్కెటింగ్ మేనేజర్ భాస్కర్, రీజినల్ సేల్స్ మేనేజర్ శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు గణిత ప్రతిభ పరీక్ష

కమ్మర్‌పల్లి: మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మండల స్థాయి గణిత ప్రతిభ పరీక్ష నిర్వహించారు. మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొని ప్రతిభ కనబరిచారు. విజేతలకు ఫోరం ఆధ్వర్యంలో బహుమతులు పంపిణీ చేశారు. మండల గణిత ఫోరం అధ్యక్షుడు బుస కృష్ణకుమార్ తదితరులు ఉన్నారు.

బాల్కొండ: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో టీఎంఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఎంఈవో రాజేశ్వర్ బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వేసెక్టమీలను ప్రోత్సహించాలి



రెంజల్(బోధన్): కుటుంబ నియంత్రణ ఆపరేషన్‌లలో వేసెక్టమీలను ప్రోత్సహించాలని మండల ఆరోగ్య విస్తీర్ణ అధికారి శ్రావణ్‌కుమార్ సూచించారు. రెంజల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం ఆరోగ్య కార్యకర్తలు, ఆశాలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. కుటుంబ నియంత్రణలో మగవారి పాత్రపై అవగాహన కార్యక్రమాలను గ్రామాల్లో నిర్వహించాలని పేర్కొన్నారు. 4న బోధన్‌లోని జిల్లా ఆస్పత్రిలో వేసెక్టమి శిబిరం ఉంటుందని వివరించారు. కరిపే రవీందర్, రాణీ, లక్ష్మీనారాయణ, ఉజ్మా పాల్గొన్నారు.

ఎమ్మార్సీ కార్యాలయం ప్రారంభం

బాల్కొండ: ముప్కాల్‌లో శుక్రవారం మండల ఎమ్మార్సీ కార్యాలయాన్ని ఎంఈవో రవి ప్రారంభించారు. బాల్కొండ, మెండోరా మండలాల ఎంఈవోలు రాజేశ్వర్, శ్రీనివాస్, పీజీ హెచ్ఎంలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం





వేల్పూర్‌లో క్షీరాభిషేకం నిర్వహిస్తున్న నాయకులు.. రెంజల్‌లో కేక్ తినిపించుకుంటున్న నేతలు

వేల్పూర్ : మండల కేంద్రంలో శుక్రవారం సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి స్థానిక కాంగ్రెస్ నాయకులు క్షీరాభిషేకం నిర్వహించారు. ఈసందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం నర్సారెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి మొదటి ప్రాధాన్యం ఇస్తుందన్నారు. నాయకులు నరేందర్, రాజేందర్, రమణ, మల్లేష్, మల్లయ్య, జంగన్న, మాజిద్, మోహన్, కార్యకర్తలు పాల్గొన్నారు.

రెంజల్:మండల కేంద్రంలో శుక్రవారం గ్రామ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో బోనస్ సంబురాలను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో సీఎం రేవంత్‌రెడ్డి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి చిత్రపటాలకు అభినందనలు తెలుపుతూ కేక్ కట్ చేశారు. అనంతరం రైతులు స్వీట్లు పంచిపెట్టారు. నాయకులు మొబిన్‌ఖాన్, సాయిబాబగౌడ్, సగ్గు వెంకటి, ఆసాని వేణు, ఆసాని అనీల్, సాయగౌడ్, పోచయ్య, దనుంజయ్, కార్తీక్, హాజీఖాన్, ఎంఎల్ రాజు, ఇందిరారెడ్డి, జావీద్, ఖాజా, అయాబ్ పాల్గొన్నారు.

రైతు పండుగ..

బోధన్ : రాష్ట్ర ప్రభుత్వం మహబూబ్‌నగర్ జిల్లాలో నిర్వహిస్తున్న రైతు పండుగ నేపథ్యంలో శుక్రవారం సాలూరలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో సంబురాలు జరుపుకున్నారు. రైతు పండుగలో భాగంగా శనివారం జరిగే సభకు రైతులు అధిక సంఖ్యలో తరలి రావాలని సొసైటీ చైర్మన్ అల్లె జనార్దన్ కోరారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్

పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

స్క్రీన్-1 – ఉక్కు సత్యాగ్రహం(తెలుగు)-10.30, ఝాన్సీ ఐపీఎస్(తెలుగు)-1.30, మోనా-2 (ఇంగ్లీష్)-4.50 7.15 9.40

స్క్రీన్-2 – రోటి కపడా రొమాన్స్ (తెలుగు) - 12.05 6.15 భైరతి రణగల్ (తెలుగు) - 3.20 9.30

స్క్రీన్-3 – కేశవ చంద్ర రమావత్ (కేసీఆర్) -తెలుగు- 12.50 లక్కీభాస్కర్ (తెలుగు) - 3.45 7.00 జీబ్రా (తెలుగు) - 10.15

స్క్రీన్-4 – అమరన్(తెలుగు)-11.20 2.50 6.20 9.50

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1 అమరన్(తెలుగు)-10.25, భైరతి రణగల్(తెలుగు)-1.30,7.35, రోటి కపడా రొమాన్స్ - 4.30 10.30

స్క్రీన్-3 మోనా-02(ఇంగ్లీష్ 3డీ)-11.00, 7.35,10.30, ఇష్క్(తెలుగు)-1.30, రోటి కపడా రొమాన్స్(తెలుగు)-4.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1 అమరన్ - 12.00 . 7.00. 10.30 - భైరతి రణగల్(తెలుగు)-4.05

స్క్రీన్-2 మోనా-2(3డీ ఇంగ్లీష్)-11.00,1.25, 6.45, 9.10, కేశవ చంద్ర రమావత్(కేసీఆర్) 3.50

స్క్రీన్-3 ఝాన్సీ ఐపీఎస్(తెలుగు)-10.25, ఫస్ట్ కేస్ ఆఫ్ ఉద్యోగం(తెలుగు)-1.45, భైరతి రణగల్(తెలుగు)-4.30, లక్కీ భాస్కర్(తెలుగు)-7.25, జీబ్రా(తెలుగు)- 10.40

స్క్రీన్ -4 కేశవ చంద్ర రమావత్(కేసీఆర్)-10.05, రోటి కపడా రొమాన్స్(తెలుగు) -1.00,7.15, ఉక్కు సత్యాగ్రహం(తెలుగు)-4.15, భైరతి రణగల్(తెలుగు)-10.30

లలితామహల్ భైరతి రణగల్(తెలుగు)

దేవి జీబ్రా(తెలుగు)-11.15,6.15, మెకానిక్ రాకీ (తెలుగు)-2.15,9.15

నటరాజ్ అమరన్ (తెలుగు)

విజయ్ ఇష్క్ (తెలుగు)

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	77,300	వెండి(కిలో)	94,000
22 క్యారెట్స్	71,317	– నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సెడ్	200
		లైవ్	140
స్కిన్‌లెస్	240	మటన్	800

సంక్షిప్తం

'లిల్లిపుట్'లో స్టూడెంట్ లీడ్ కాన్ఫరెన్సు ప్రోగ్రాం

పెర్కిట్(ఆర్మూర్): మామిడిపల్లి లిల్లిపుట్ పాఠశాలలో శుక్రవారం స్టూడెంట్ లీడ్ కాన్ఫరెన్సు ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఫుడ్ పిరమిడ్, మానవ జీర్ణ వ్యవస్థ, మూత్ర పిండాలు, జంతు ప్రదర్శనశాల, కాలుష్య నివారణ తదితర వంటి అంశాలను ప్రదర్శించారు.

కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం



వర్ని: దీక్ష దివస్ సందర్భంగా చందూర్, మోస్రా మండల కేంద్రాల్లో శుక్రవారం బీఆర్ఎస్ నాయకులు మాజీ సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. చందూర్ సొసైటీ మాజీ అధ్యక్షుడు మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పీసీసీ అధ్యక్షుడిని కలిసిన నాయకులు

మాక్లూర్: గాంధీ భవన్‌లో పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్‌ను శుక్రవారం మండల కాంగ్రెస్ నాయకులు బూరోల్ల అశోక్, గంగాధర్‌గౌడ్ కలిశారు. మండల రాజకీయ పరిస్థితులను వివరించినట్లు వారు తెలిపారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని పలు బాధిత కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బీజేపీ ప్రధానకార్యదర్శి పులి యుగంధర్ అందజేశారు. నాయకులు కృష్ణ పాల్గొన్నారు.

మంత్రికి వినతిపత్రం అందజేత

ఆర్మూర్‌టౌన్: మంత్రి కోమట్‌రెడ్డి వెంకట్‌రెడ్డికి శుక్రవారం కాంగ్రెస్ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి వినయ్‌కుమార్‌రెడ్డి వినతిపత్రం అందజేశారు. నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని మంత్రిని కోరారు.

వ్యాయామ పరికరాల ప్రారంభం

బోధన్: సాలూర జెడ్పీహెచ్ఎస్‌లో ఉపాధ్యాయులు సొంత డబ్బులతో ఏర్పాటు చేసిన వ్యాయామ పరికరాలను శుక్రవారం స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ అల్లె జనార్ధన్, ఎంఈవో రాజీ మంజూషా గోగినేని ప్రారంభించారు. టీచర్లు, పీఆర్టీయూ నేతలు ఉన్నారు.

భగవద్గీత కంఠస్థ పోటీల్లో ప్రతిభ



కమ్మర్‌పల్లి: జగిత్యాల జిల్లా కోరుట్లలో శుక్రవారం తిరుమల తిరుపతి దేవస్థానం, హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో శ్రీమద్ భగవద్గీత కంఠస్థ పోటీలు నిర్వహించారు. మండల కేంద్రానికి చెందిన సురుకుట్ల చరిత్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానంలో నిలిచాడు. నిర్వాహకులు ఆయనకు ప్రశంసా పత్రాన్ని అందజేశారు.

కరపత్రాల ఆవిష్కరణ

బోధన్‌టౌన్(బోధన్): పట్టణంలో శుక్రవారం మాలల సింహగర్జన సభకు సంబంధించిన కరపత్రాలను మాల మహానాడు నాయకులు ఆవిష్కరించారు. నాయకులు రవి, దాసు, స్వామి, యాదగిరి, ఎల్లమయ్య, బాలకృష్ణ, అశోక్ ఉన్నారు.